# కె పి హెచ్ బి కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



కూకట్ పల్లీ డిసెంబర్ 24(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ నియోజకవర్గం ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లో కూకట్ పల్లీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో టెంపుల్ బస్ స్టాండ్ లో జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ ఏసుక్రీస్తు తనకు ఎన్నో ఇబ్బందులు వచ్చిన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారన్నారు శేరి సతీష్ రెడ్డి ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నాయకుడని, ప్రజా సమస్యలతో పాటు పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేస్తారని అందుకే తాను కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రాజకీయాల్లో ప్రోత్సహించానని తెలిపారు. భవిష్యత్తులో శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని, ఆయనను రాజకీయంగా ప్రోత్సహిస్తానన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే కొన్ని అమలయ్యాయని భవిష్యత్తులో కూడా గ్యారెంటీలు అమలు చేసి ప్రజా ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోకెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ సభ్యుడు రాజేష్ గౌడ్, పాస్టర్ శామ్యూల్ స్టీఫెన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవ రావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పొన్నం రజిత, మారుతి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి మెంబర్ ఫణి కుమార్, కూకట్పల్లి క్రిస్టియన్ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, కూకట్పల్లి కెపిహెచ్బి క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్, క్రిస్టియన్ కోఆర్డినేటర్ రవికుమార్, పాస్టర్ యేసు పాదం, సునీల్ యాదవ్, చున్ను పాషా ,రేష్మ, సంధ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం, జ్యోతి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బాబురావు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు..

# సంగారెడ్డిలో మున్సిపల్ కార్మికుడు మరణంతో మున్సిపల్ అధికారులు ఒకరోజు వేతనం విరాళంగా ఇచ్చారు.



సంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికులలో మంచినీటి సౌకర్యాన్ని విడుదలలు చేసినటువంటి సంఘయ్యకు అందరు మున్సిపల్ అధికారులు నివాళులర్పించారు. ఆయన ఈరోజు చనిపోవడంతో అందరూ దిగ్భ్రాంతి గురి అయ్యారు. అందరితో కలిసి ఉండే సంగయ్య మంచినీటి సౌకర్యాన్ని మంచిగా చూసుకొని ప్రతి కాలనీకి ఇవ్వవలసినటువంటి సంగయ్య చనిపోవడం అని కార్మికులందరూ తెలిపారు. వారికి తోచినటువంటి సాయాన్ని ఒకరోజు జీతం సంగయ్యకు కుటుంబానికి విరాళంగా ఇస్తున్నామని వారి మనస్ఫూర్తిగా తెలిపారు. మానవతా దృక్పథంతో ఒకరోజు జీతం చనిపోయినటువంటి ఒక వ్యక్తికి ఇవ్వడం అనేది చాలా అరుదు కానీ సంగారెడ్డి లోని మున్సిపాలిటీ అధికారులు ఒకరోజు జీతాన్ని చనిపోయిన వ్యక్తికి ఇవ్వడం ఇది గమనారము అని చెప్పవచ్చు. ఇదివరకు జరిగిన ముగ్గురు నలుగురు మృతులకు కూడా మేము విరాళాలు ఇచ్చామని వారు తెలిపారు. ఇలాంటి అప్పుడు గవర్నమెంట్ కూడా మాకు చనిపోయిన వారికి కొత్త సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**– ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో వ్యవస్థను పునర్దించాలని గవర్నమెంట్ నిర్ణయం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. ఇదివరకు తీసేసినటువంటి విఆర్ఓ వ్యవస్థను మళ్ళీ పునరుద్ధరించాలని ఉన్నతాధికారులు చెప్పడం చేర్చనీయంగా మారిందని జరిగింది. ఇదివరకు చేసినటువంటి వీఆర్వోలను కూడా తీసుకుంటామని సీఎం గారు తెలపడం మంచి అవకాశం అని తెలిపారు. ఇలాంటి అప్పుడు విఆర్వోలు సరిపోవడం లేదు కాబట్టి విలేజ్లలో ప్రతి ఒక విలేజ్ కి ప్రతి ఒక్క విఆర్ఓ కంపల్సరీ ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి విలేజ్లో ప్రతి వీఆర్వో ఉంటే ఎక్కడ ఏముంది? ఏ ఊర్లో తమ ఊర్లో పక్క ఊర్లో ఏముంది అని సమస్యలు చాలా తెలుసుకోవడానికి ఆయన తెలిపారు. ఈ వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించడానికి పూనుకున్నటువంటి సీఎం గారికి గ్రామ ప్రజలందరూ అభినందనలు చెప్పారు. సీఎం గారు చేసినటువంటి పనిలో ఇదొక పని ముఖ్యమైన పనిని వారు తెలిపారు. ఈ పని ఇలాగే సాగించి ఊర్లో ఉన్న సమస్యలన్నీ క్లియర్గా చేసి విఆర్ఓ వేస్తాను. పటిష్టంగా చేయాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని తెలిపారు.

# సంగారెడ్డి కలెక్టరేట్ ముందు సమగ్ర శిశు సమితి ఆధ్వర్యంలో బోనాలతో ఊరేగింపు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన. ఈరోజు సమగ్ర శిశు అధికారులు చేపట్టినటువంటి బోనాల ఊరేగింపులో సమితి ఆధ్వర్యంలో నిరాశను తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్షణ కార్యక్రమంలో రోజుకో నిరసనగా ఈరోజు జరిగినటువంటి బోనాల సంబరాల్లో అందరూ మహిళలు పాల్గొని కలెక్టరేట్కు వినిపించేలా బోనాలను తీశారు. 16 రోజులైనటువంటి ఈ యొక్క సమ్మెను ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూరమని సంఘం నాయకులు తెలిపారు. 16 రోజుల నుండి చేసినటువంటి సమ్మె మేము ఉద్యోగస్తులమా కామా అని ఏదో ఒకటి తేల్చాలని వారు డిమాండ్ చేశారు. ఈరోజు బోనాలతో ఊరేగింపు చేసినటువంటి సమగ్ర శిశు రక్షణ సమితి వారందరూ కూడా కలెక్టర్ దగ్గరికి వెళ్లి పోతారం అందజేశారు. రోజు నిరసం చేసినా మా యొక్క పరిష్కారాలు కావడం లేదని వారు అగ్రహారం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ప్రతి పల్లె తిరుగుతున్నటువంటి మాకు సరైన వేతనం సరైన గౌరవం ఇయ్యాలని వారు డిమాండ్ చేశారు.

# పత్రీజీ పిరమిడ్ మహాధ్యాన యాగచక్రాల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్,



సదాసు పేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట కద్తాల్, మహేశ్వర కైలాసపురి పిరమిడ్ క్షేత్రంలో పి.ఎస్.ఎస్ ఎమ్ పిరమిడ్ మాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాలు నిర్వహించారు. ఈ యొక్క పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఇలాంటి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి, గ్రామాల నుండి సుమారు పది లక్షల పిరమిడ్ మాస్టర్లు కదలి రావడం పత్రీజీ మహా ధ్యాన యాగ చక్రాల వేడుకలను డిసెంబర్ 21 నుండి 31 వరకు కన్నుల విన్నుల సంబరాలతో జరుపుకోవడం మరియు ఒక మంచి మార్పు కోరుతూ సత్య యుగ ప్రక్షాళనకు నాంది పలుకుతుందని తెలియజేశారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి మరియు వివిధ రాష్ట్రాల పిరమిడ్ మాస్టర్లు పత్రీజీ మహాధ్యాన యాగ చక్రాల్లో పాల్గొని పిరమిడ్ జగత్,శాకార జగత్, ధ్యాన జగత్ ఏర్పాటుకు సహకరించి భారతదేశ నలుమూలల జరిగే పిరమిడ్ మాస్టర్ల సమావేశాలను, శాఖాహార ర్యాలీలను7 విజయవంతం చేయాలని పేరుపేరునా కోరారు. ఈ యొక్క పత్రీజీ మహా ధ్యాన యాగ చక్రాల్లో కైలాసపురి ఇన్చార్జ్ మాధవి మాస్టర్, పి.ఎస్.ఎస్.ఎం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి, మారం శివప్రసాద్ రవి శంకర్ మాస్టర్ , సేవాదళ్ అధ్యక్షులు భూపతి రాజు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఆనంద్ కుమార్ బోధన్ సాయిల్ మాస్టర్, సంగారెడ్డి జిల్లా పి ఎస్ ఎస్ ఎమ్ అధ్యక్షులు పి.సంగమేశ్వర్ మాస్టర్ మరియు వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని రక్షించండి

**– మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ మున్సిపల్ 1వ వార్డు పరిధిలోని శ్రీ శ్రీనివాస నగర్ కాలనీ పార్కు స్థలాన్ని రక్షించాలని కమిషనర్ నాగిరెడ్డికి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం కాలనీవాసులు కౌన్సిలర్ వీరమల్ల మానస శ్రవణ్ తో కలిసి వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. సర్వే నెంబర్ 74లో శ్రీ శ్రీనివాస నగర్ పేరిట లే అవుట్ చేసి ప్లాట్ నెంబర్ 52ను పార్కు స్థలంగా అప్పటి గ్రామ పంచాయతీకి అప్పజెప్పారు. ఈ స్థలాన్ని అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మానం ద్వారా ఒక ప్రైవేట్ వ్యక్తికి పరిహారం కింద కట్టబెట్టారు. అనంతరం అతను మరొకరికి అమ్ముకున్నాడు. కాగా, మేడ్చల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ గా మారిన సందర్భంలో ఈ తీర్మానాన్ని పంచాయతీ రద్దు చేశారు. సదరు స్థలాన్ని పార్కుగానే మున్సిపల్ రికార్డులో సైతం నమోదు చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాడ్డాక కౌన్సిలర్ మానస శ్రవణ్ చొరవతో పార్కు అభివృద్ధికి రూ. 5 లక్షలతో ప్రహరీ, గేటు ఏర్పాటు చేశారు. దీంతో ప్లాటు కొన్న వ్యక్తి కోర్టుకు వెళ్లి పనులను అడ్డుకున్నాడు. అప్పటి నుండి పార్కు స్థలంపై మున్సిపల్, అతని మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. ఇలా ఉండగా కోర్టు నుండి తుది తీర్పు రాకున్నా సోమవారం సదరు వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా పార్కు స్థలంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశాడు. దీంతో కాలనీ వాసులు వెంటనే ఈ విషయాన్ని కమిషనర్ నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేసి పార్కు ను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు కామిడి ప్రదీప్ రెడ్డి, సామ నర్సింహా రెడ్డి, గడీల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ శర్మ, సంతోష్, ఆనంద్, స్వామి, నవీన్ రెడ్డి ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



మేడ్చల్ వాస్తవ తెలంగాణ: మేడ్చల్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది గత కొన్ని రోజులుగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా ప్రతి ఒక్క ఇంటిని సందర్శిస్తున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే ఏ పథకాలైనా అర్హులకు చేర్చడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం అన్నారు గతంలో అప్లై చేసుకున్న వారు ఇందిరమ్మ ఇళ్ల కోసం మేడ్చల్ మున్సిపల్ బృంది ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఎం సంతోష్ బిల్ కలెక్టర్ ప్రవీణ్ పాల్గొనడం జరిగింది

# పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని విద్యుత్ అధికారులు



చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి డిసెంబర్ 24: సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి ఎస్సీ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లపై నుండే వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రజలకు ప్రమాదకరంగా మారిన పట్టించుకునే దిక్కుమక్కు లేకుండా పోయిందని ఆ వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే నాయకులు అధికారులు వచ్చి సానుభూతి చూపి వెళ్తారు తప్ప ఇలాంటి ప్రమాదకరమైన విద్యుత్ తీగలు వారికి పట్టావా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

# ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ మేడ్చల్ మండల్ అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ అజహర్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ ఆలీ గారికి ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ కుటుంబ తరఫున శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్ ఈ సందర్భంగా మహ్మద్ అజర్ ఆలీ గారు మాట్లాడుతూ నాకు మేడ్చల్ మండల్ అధ్యక్షులుగా నియమించిన ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సమాజ సేవ చేయాలనే సంకల్పంతో మా జిల్లాకు సంబంధించిన సమస్యల పైన ఆర్టిఐలు వేయడం జిల్లాలో రైతుల సమస్యలు దవాఖాన. పాఠశాలలు. ప్రభుత్వ కార్యాలయంలో మరియు ప్రజలకు ఏ విధమైన సమస్యలున్న చిత్తశుద్ధితో అంతరకరణ శుద్ధితో నా వంతుగా నేను ప్రయత్నిస్తానని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రతిజ్ఞ చేయుచున్నానుసదా మీ సేవకుడు మీ మహ్మద్ అజర్ ఆలీ

# సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల డీఎస్ఓ ఆఫీస్ లో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట కలెక్టర్ కార్యాలయంలో గల డి ఎస్ ఓ ఆఫీస్ లో జాతీయ వినియోదారుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు సంగారెడ్డి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వినియోదారుడు ఏదైనా ఫిర్యాదులు చేస్తే జిల్లా అధికారులు తక్షణమే స్పందించి వారికీ త్వరగా న్యాయాన్ని అందించాలనిఅందించాలని అదేవిధంగా జాతీయ వినియోగదారుల టోల్ ఫ్రీ నెంబర్ 1915 జిల్లా ప్రజలకు అందరికీ తెలియ విధంగా షాపింగ్ మాల్ లోను మరియు జిల్లా అధికార ప్రాంగణంలోనూ ప్రచురించే విధంగా చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా ప్రజలకి వినియోదారుల వస్తు సేవా లోపం జరిగితే తనను సంప్రదిస్తే త్వరగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని రేషన్ దుకాణ డీలర్లు అందరూ కూడాడిజిటల్ ఎలక్ట్రికల్ కాంటాలను వినియోగించాలని తూకం లోను మరియు వస్తు యొక్క నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని ఈ యొక్క డిసెంబర్ 24 జాతీయ వినియోగదార దినోత్సవ పురస్కరించుకొని డిజిటల్ విధానం మరియు వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం జరిగే విధంగా కూడా ఈరోజు నుంచి ఈ పోర్టల్ ప్రారంభించడం జరిగినది అని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు ఎస్ ఎస్ ఓ బాల సరోజ, డిఇఓ వెంకటేశ్వర్లు అడిషనల్ డిఆర్డిఏ పిడి జంగారెడ్డి, ఫుడ్ ఇన్స్పెక్టర్లు, లీగల్ మెట్రాలజీ అధికారి అనిల్ కుమార్ రాజు డీటీలు మరియు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఉప్పల రఘుపతి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ దేవరయంజాల్ న్యూస్ టుడే స్నోమాన్ లాజిస్టిక్ లిమిటెడ్ మేనేజ్మెంట్ దేవరయంజాల్ లో మ్యాన్ పవర్ సేవలు అందిస్తున్నా యూఎస్ మేనేజ్మెంట్ ఉప్పల రఘుపతి మేడ్చల్ క్రికెట్ టోర్నమెంట్ కండక్ట్ చేయడం జరిగింది ప్రథమ ద్వితీయ తృతీయ మూడు బహుమతులను ఎంపికను బట్టి అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో యూఎస్ లాజిస్టిక్స్ ఎంప్లాయిస్ మరియు స్లో మెన్ లాజిస్టిక్ ఎంప్లాయిస్ పాల్గొనడం జరిగింది క్రీడల్లో ఎంతో ఉల్లాసం ఉత్సాహం ఉంటుందని పనితో పాటు క్రీడల్లోను మేము మా కంపెనీ నిర్వహిస్తామని ఉప్పల రఘుపతి తెలిపారు

# సంగారెడ్డి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలకు 350 కేకుల పంపిణీ.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ పదనిదే టీ మాణిక్యం.. సంగారెడ్డి నియోజకవర్గంలో జరుపుకుంటున్నటువంటి క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి 350 కేకులను వివిధ గ్రామాలకు ఏదో పట్టణాలకు పంపిణీ చేశారు. క్రిస్మస్ అంటే వారికి పండుగ రోజు గనుక వాళ్లు క్రిస్టమస్సు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ఎవరు ఏమనుకున్నా నేను క్రిస్మస్ వేడుకలకు కేకులు పంచి వారికి ఆ యొక్క దేవుడు దీవెనలు ఇయ్యాలని కోరుకుంటున్నాను ఆయన తెలిపారు. ఆ యొక్క కేకులను కట్ చేసుకొని పండుగ వాతావరణం లో చేసుకోవాలని ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన అధికారులు తుపాకీ అనంత కేశాను కు అపయవడంతో ఆయన అని క్రిస్టియన్ మతాలకు చర్చిలకు అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని ఊర్లకు పంపిణీ చేయవలసిన బాధ్యత అన్నదకేసన్ తుపాజీకి ఉందని ఆయన తెలిపారు. రేపు జరిగే వేడుకలకు అందరం కలిసి క్రిస్టమస్ సంబరాన్ని చేసుకుందామని ఆయన తెలిపారు.

# గోదావరి అంజిరెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరికలు



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీలో మంగళవారం చేరారు. జిన్నారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ నంబర్ 37 అధ్యక్షులు ఏర్పుల వీరేశ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పుల శివరాజ్, మల్లేష్, కుమార్, పోతురాజు, మహేందర్, పేట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

